www.vishalabharati.com
epaper:vishalabharati.com
ఆదివారం, హైదరాబాద్
15 అక్టోబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



6

## బతుకమ్మ సంబరాలు షురూ..



## ఘనంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలు

హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలను శనివారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

2



ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికే

## మా మద్దతు

- ఆర్.సి. పురం పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అసోసియేషన్
- ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన యూనియన్ సభ్యులు

4



ప్రవళిక ఆత్మహత్య ప్రభుత్వం

## నైతిక బాధ్యత వహించాలి

ఎన్ ఎస్ యు ఐ ఓయూ కమిటీ, తెలంగాణ స్టూడెంట్ పొలిటికల్ జాక్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉస్మానియా విశ్వవిద్యాలయం లో ప్రవళిక ఆత్మహత్యకు నిరసనగా లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు విద్యార్థులు నిరుద్యోగులు ర్యాలీగా ఆర్ట్స్ కళాశాల ఎదుట విద్యార్థిని విద్యార్థులు మౌన దీక్ష చేపట్టారు.

3



వాళ్లిద్దరు

# కలిసిపోయారా?

ముఖ్యమంత్రి కేసీఆర్ సిట్టింగ్ లకే టికెట్ లు కేటాయించడంతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ను బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో అప్పటినుంచి అసంతృప్తితో ప్రతాప్ రెడ్డి మిన్నకుండిపోయారు. దీంతో గతకొన్నిరోజులుగా ఆయన అనుచరులలో నిరాశ నెలకొంది. తాజాగా మంత్రి కేటీఆర్ షాద్ నగర్ పర్యటన సందర్భంగా చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కనిపించలేదు.దీంతో ఆయన కాంగ్రెస్ లో చేరుతున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని కలిసారని కాంగ్రెస్ లో చేరిక లాంఛనమే అంటూ నియోజకవర్గంలో పుకార్లు షికారు చేశాయి.

### ప్రతాప్ రెడ్డి,అంజయ్య మధ్య కుదిరిన సయోధ్య?

### షాద్ నగర్ బిఆర్ఎస్ లో ఉత్కంఠకు తెరపడ్డట్లేనా

### కేటీఆర్,హరీష్ రావు లను కలిసిన ఇరువర్గాలు

షాద్ నగర్ విశాలభారతి: తెలంగాణలో బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల జాబితా విడుదల తర్వాత పార్టీలో కొంతమందిలో అసమ్మతి సెగలు రాజుకున్నాయి. టికెట్ దక్కని వారు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. టికెట్ లభించని వారు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీంతో బీఆర్ఎస్ అధిష్టానం అసంతృప్తితో ఉన్న వారిని బుజ్జగిస్తూ పార్టీలో ముున్ముందు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని, ఎలాంటి అసంతృప్తికి గురికావద్దంటూ సముదాయిస్తున్నారు. ఈ నేపథ్యంలో గతకొంత కాలంగా నియోజకవర్గంలో అంటిముట్టనట్లుగా వున్న వారిద్దరు ఇప్పుడు కలిసిపోయారు. మంత్రుల సమక్షంలో ఇరు వర్గాల నాయకులు కలిసారు.మొత్తానికి వాళ్లిద్దరూ కలిసి పోయారనే సంకేతాలు అయితే నియోజకవర్గ బిఆర్ఎస్ క్యాడర్ కు ఇచ్చారు. చూడాలి మరి మునుముందు ఏమి జరుగుతుందో

..మిగతా | 2 | లో



## ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

- గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి
- పువ్వులను పూజించే ప్రాచీన సంస్కారం, చరిత్ర గల తెలంగాణ సంస్కారం

సికింద్రాబాద్ విశాలభారతి: తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ సంబరాలు రాష్ట్రవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుగుతున్న వేళ ఆడబిడ్డలంతా మరింత ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంప్రదాయాలను ఆచారాలను పద్ధతులను సంస్కృతులను చాటి చెప్పే ప్రాచీన పండుగ బతుకమ్మ పండుగ అని, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు, చిన్న పెద్ద అనే భేదం లేకుండా అందరూ కలిసి ఆనందంతో చేసుకునే తెలంగాణ రాష్ట్ర అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు.తొమ్మిది రోజులు తొమ్మిది తీరులుగా బతుకమ్మ పండుగను జరుపుకుంటామని ఆమె పేర్కొన్నారు.



## విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దు

- ప్రజల ఉసురు తగిలి ఈప్రభుత్వ పతనం ఖాయం
- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి "వీర్లపల్లి శంకర్"
- టీఎస్పీఎస్సీ వైఫల్యంపై నిప్పులు కక్కిన ప్రతిపక్షం
- కాంగ్రెస్,సిపిఎం,సిపిఐ,బీఎస్పి నాయకుల అరెస్ట్ .. పోలీస్ స్టేషన్ కు తరలింపు.

షాద్ నగర్ విశాలభారతి: టీఎస్పీఎస్సీ వైఫల్యం వల్ల, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో ఉద్యోగాలు వస్తాయనే నమ్మకం లేక విద్యార్థులు బలవన్మారణాలకు పాల్పడుతున్నారని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.షాద్ నగర్ పట్టణంలో

..మిగతా | 2 | లో

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం పక్కా

- మహిళా కాంగ్రెస్ నేత కాటా సుధా శ్రీనివాస్ గౌడ్
- రాళ్లకత్వలో గడపగడపకు కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాల ప్రచారం చేసిన

పటాన్ చెరు విశాలభారతి: జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మహిళా కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామంలో

..మిగతా | 5 | లో







# వాళ్లిద్దరు కలిసిపోయారా?

- **ప్రతాప్ రెడ్డి,అంజయ్య మధ్య కుదిరిన సయోధ్య?**
- **షాద్ నగర్ బిఆర్ఎస్ లో ఉత్కంఠకు తెరపడ్డట్లేనా.**
- **కేటీఆర్,హరీష్ రావు లను కలిసిన ఇరువర్గాలు.**

**షాద్ నగర్ విశాలభారతి:** తెలంగాణలో బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల జాబితా విడుదల తర్వాత పార్టీలో కొంతమందిలో అసమ్మతి సెగలు రాజుకున్నాయి. టికెట్ దక్కని వారు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. టికెట్ లభించని వారు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీంతో బీఆర్ఎస్ అధిష్టానం అసంతృప్తితో ఉన్నవారిని బుజ్జగిస్తూ పార్టీలో ముమ్ముందు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని, ఎలాంటి అసంతృప్తికి గురికావద్దంటూ సముదాయిస్తున్నారు. ఈ నేపథ్యంలో గతకొంత కాలంగా నియోజకవర్గంలో అంటిముట్టనట్లుగా వున్న వారిద్దరు ఇప్పుడు కలిసిపోయారు. మంత్రుల సమక్షంలో ఇరు వర్గాల నాయకులు కలిసారు.మొత్తానికి వాళ్లిద్దరూ కలిసి పోయారనే సంకేతాలు అయితే నియోజకవర్గ బిఆర్ఎస్ క్యాడర్ కు ఇచ్చారు. చూడాలి మరి మునుముందు ఏమి జరుగుతుందో. వివరాలలోకి వెళితే షాద్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ టికెట్ ను ప్రస్తుత ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు ఆశించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సిట్టింగ్ లకే టికెట్ లు కేటాయించడంతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ను బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించారు.దీంతో అప్పటినుంచి అసంతృప్తి తో ప్రతాప్ రెడ్డి మిన్నకుండిపోయారు. దీంతో గతకొన్నిరోజులుగా ఆయన అనుచరులలో నిరాశ నెలకొంది.తాజాగా మంత్రి కేటీఆర్ షాద్ నగర్ పర్యటన సందర్భంగా చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కనిపించలేదు.దీంతో ఆయన కాంగ్రెస్ లో చేరుతున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని కలిసారని కాంగ్రెస్ లో చేరిక లాంఛనమే అంటూ నియోజకవర్గంలో పుకార్లు షికారు చేశాయి.

**ప్రతాప్ రెడ్డి,అంజయ్య మధ్య సయోధ్య కుదిరినట్లేనా?**

తాజాగా శుక్రవారం ప్రగతి భవన్ లో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తనయుడు రవీందర్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిలు మంత్రులు కేటీఆర్, శ్రీనివాస్ గౌడ్, హరీష్ రావులను కలిశారు.వీరి మధ్య ఉన్న అభిప్రాయ విభేదాలు కూడా సద్దుమణిగినట్టు ప్రచారం జరుగుతుంది.మంత్రి కేటీఆర్ చొరవ తీసుకొని ఎమ్మెల్యే అంజయ్య,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మధ్య సయోధ్య కుదిర్చినట్లు తెలుస్తుంది.దీంతో మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి ఇక పార్టీ లైన్ లో ప్రచారానికి వస్తారనే మాటలు వినిపిస్తున్నాయి.వీరిలో ఇరువర్గాలు ఎవరు కూడా దీనిపై ఇప్పటికి స్పందించలేదు. చూడాలి మరి ప్రతాప్ రెడ్డి అసంతృప్తి వీడి అంజయ్యయాదవ్ కు మద్దతుగా నిలిచి ఆయనతో కలిసి నడుస్తారా లేదా అనేది తెలియాల్సివుంది. రాజకీయాలలో ఏదైనా సాధ్యమే.



# ఘనంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలను శనివారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా డివిజన్ పరిధిలోని కాలనీల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వచ్చిన వారందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ఉప్పొంగిన ప్రేమకు తడిసిముద్దయ్యా ఆశీర్వదించిన అందరికి కృతజ్ఞతలని తెలిపారు.తన జన్మదినం సందర్భంగా డివిజన్ నాయకులు,అభిమానులు, కార్యకర్తలు,చూపిన ప్రేమ, ఆప్యాయతలు మీ దీవెనలు మరవలేనిదని,ఈ అభిమానం, ఆప్యాయత,ప్రేమ ఎల్లప్పుడూ నాపై ఇలాగే కొనసాగాలని మనసారా కాంక్షిస్తున్నానని శ్రీనివాసరావు పేర్కొన్నారు.







# విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దు

- **ప్రజల ఉసురు తగిలి ఈప్రభుత్వ పతనం ఖాయం.**
- **టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి "వీర్లపల్లి శంకర్"**
- **టీఎస్పీఎస్సీ వైఫల్యంపై నిప్పులు కక్కిన ప్రతిపక్షం.**
- **కాంగ్రెస్,సిపిఎం,సిపిఐ,బీఎస్పి నాయకుల అరెస్ట్ - పోలీస్ స్టేషన్ కు తరలింపు.**

**షాద్ నగర్ విశాలభారతి:** టీఎస్పీఎస్సీ వైఫల్యం వల్ల, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో ఉద్యోగాలు వస్తాయనే నమ్మకం లేక విద్యార్థులు బలవన్మారణాలకు పాల్పడుతున్నారని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.షాద్ నగర్ పట్టణంలో ప్రతిపక్ష,విపక్షాల సడక్ బంద్ కార్యక్రమం పురస్కరించుకొని కాంగ్రెస్, బీఎస్పీ, సిపిఎం, సిపిఐ తదితర పార్టీల నాయకులు ఆందోళనకు దిగారు.ఈనేపథ్యంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో 44వ నెంబర్ జాతీయ రహదారి వద్ద బైఠాయించారు.జాతీయ రహదారిని దిగ్బంధం చేసిన వీర్లపల్లి శంకర్ తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బలవంతంగా వారిని వాహనాలు ఎక్కించి షాద్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.విద్యార్థుల, నిరుద్యోగుల అసంతృప్తి ని వ్యక్తం చేయడానికి, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టడానికి రాష్ట్రంలో నాలుగురోడ్ల రహదారులపై రాస్తారోకో నిర్వహించాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఉమ్మడి వేదికలు పిలుపునిచ్చాయని,కాంగ్రెస్, బీఎస్పీ, సీపీఐ, సీపీఎం పార్టీలు, జాయింట్ యాక్షన్ కమిటీ, విద్యార్థి సంఘాలు ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నాయని వీర్లపల్లి శంకర్ అన్నారు.ప్రస్తుత బోర్డు చైర్మన్‌తో సహా టీఎస్పీఎస్సీ సభ్యులను తొలగించి, టీఎస్పీఎస్సీ చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారం కొత్త సభ్యులని నియమించాలని, కమిషన్‌ను సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.డీఎస్సీ పోస్టుల సంఖ్యను 13500 కు పెంచాలని, పరీక్షల రద్దుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ బాధ్యత వహించి పరీక్షలు రాసిన అభ్యర్థులకు మూడు లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని శంకర్ డిమాండ్ చేశారు.

నిరుద్యోగుల, ప్రజల ఉసురు తలిగి ఈ ప్రభుత్వం పతనం కావడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు పానుగంటి పర్వతాలు, రాజు, పి.రఘు, చెన్నయ్య, దొడ్డి శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, సుధీర్, ఈశ్వర్ నాయక్, శ్రీను నాయక్, బొబ్బిలి సుధాకర్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదులకు సీ–విజిల్ యాప్ వినియోగించాలి

**మేడ్చల్, విశాలభారతి:**మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సమయంలో అక్రమాలు, డబ్బు తరలింపు, ఎన్నికలకు విరుద్ధంగా జరిగే సంఘటనలపై ఫిర్యాదు చేయడానికి సీ- విజిల్ యాప్ను డౌన్ లోడ్ చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సీ-విజిల్ యాప్పై మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ రూపొందించిన సీ-విజిల్ యాప్ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ యాప్లో ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు పాల్పడే విధంగా మద్యం, డబ్బులు పంపిణీ తదితర ఫొటోలు ఇతరాలు ఉంటే అప్లోడ్ చేసి ఫిర్యాదు చేయడానికి అవకాశం కల్పించినట్లు గౌతమ్ వివరించారు. దీంతో పాటు ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయడం, నేరపూరిత చర్యలకు పాల్పడటం, ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు రవాణా చేసినా, ఎన్నికల కమిషన్ నిబంధనలకు మించి డబ్బులు ఖర్చు చేసినా, , మతపరమైన ప్రసంగాలు, ఫేక్ న్యూస్ (నకిలీ వార్తలను)కు సంబంధించి ఫిర్యాదు తాజాగా తీసిన ఫొటోలు, వీడియోల ద్వారా పిర్యాధు చేయవచ్చన్నారు. ఈ యాప్ ద్వారా బహిరంగ ప్రదేశాల్లో నాయకులతో కూడిన ఫ్లెక్సీలు, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజా ప్రతినిధుల ఫొటోలు వంటి కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే వాటిని యాప్లో ఒక్క క్లిక్తో అప్లోడ్ చేసిన ఐదు నిమిషాలలో జిల్లా ఎన్నికల అధికారి నియంత్రణలో ఉండే మానిటరింగ్ సెల్కు తెలుస్తుందని ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ విషయంలో వెంటనే ఐదు నిమిషాల్లోపు క్షేత్ర పరిశీలన అధికారి ఎంసీసీ, ఎఫ్ఎస్టీ వారికి విచారణ నిమిత్తం పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ 15 నిమిషాలలో పిర్యాదులో తెలియజేసిన స్థలానికి చేరుకొని క్షేత్రస్థాయిలో విచారణ చేసి 30 నిమిషాల్లో సంబంధిత నివేదికను జిల్లా అధికారి పంపాలని తెలిపారు. అనంతరం రిటర్నింగ్ అధికారి యాభై నిమిషాల్లో నివేదికను పరిశీలించి ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని గౌతమ్ వివరించారు. ఈ ఫిర్యాదుకు సంబంధించి చర్యలు తీసుకోలేనియెడల ఆ పిర్యాదు మూసివేయ బడుతుందని, ఒకవేళ రిటర్నింగ్ అధికారి పరిధిలో కాకపోతే తదుపరి చర్య నిమిత్తము జిల్లా ఎన్నికల అధికారికి పంపబడుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సీ- విజిల్ 24 గంటలు పర్యవేక్షణ కొనసాగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. ఈ విషయాలన్నీ జిల్లాలోని ప్రజలు, ఓటర్లు సీ- విజిల్ యాప్ను వినియోగించుకొని ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులకు సహకరించాలని గౌతమ్ ఆకాంక్షించారు.



# ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి బహుమతులను గెలుచుకోవాలి

**ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత**



**మేడిపల్లి,విశాలభారతి:** బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి నగదు1 బహుమతులను గెలుచుకోవాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని ఈనెల 21 నుండి 23 వరకు, 28 నుండి 30 వరకు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించిన 5గురు మహిళలు, 5గురు పురుషులకు రూ. 9900 ల నగదు బహుమతులను అందించనున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 15 నుండి 29 వరకు తిరుగు ప్రయాణానికి టికెట్ బుక్ చేసుకున్న వారికి 10 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం పూర్తికాగానే టికెట్ వెనకాల ఆధార్ పై ఉన్న పూర్తి పేరు, ఫోన్ నెంబర్ రాసి ఆర్టీసీ బస్టాండ్ లలోని లక్కీ డ్రా బాక్స్ లో వెయ్యాలని సూచించారు. లక్కీ డిప్ ద్వారా గెలుపొందిన ప్రయాణికులకు రూ. 9900 చొప్పున అందించనున్నట్లు వెల్లడించారు. ముందస్తు రిజర్వేషన్ కొరకు www.tsrtc.in వెబ్ సైట్ ను సందర్శించాలని సూచించారు.



# మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

**షాద్ నగర్,విశాలభారతి:** కేశంపేట మండలపరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో మైసయ్య అనే వ్యక్తి శనివారం ఉదయం మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతుని కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురమోని బాలకృష్ణ,మాజీ సర్పంచ్ కృష్ణవేణి వెంకటేష్,శంకర్, రాజేష్,జంగయ్య, బుచ్చయ్య పాల్గొన్నారు.



# బతుకమ్మ పండుగ సంబరాలు

**హైదరాబాద్,విశాలభారతి:** బతుకమ్మ పండుగ వచ్చింది.. ఆడుదాం పాడుదాం బతుకమ్మ సంబరాలు చేసుకుందాం అంటూ.. మహిళలు యువతులు తీరక్క పువ్వుతో పేర్చిన బతుకమ్మలతో బతుకమ్మ పండుగ సంబరాలు మొదలయ్యాయి. శనివారం మొదలైన బతుకమ్మ పండుగ సంబరాలు అల్వాల్ లోని రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ హెచ్ఎంటి ఆఫీసర్స్ కాలనీ ఆధ్వర్యంలో బతుకమ్మ పార్క్ వద్ద ఘనంగా జరిగాయి. మహిళలు యువతులు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మల వరుసగా పెట్టి వాటి చుట్టూ ఆడుతూ పాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టతను వివరిస్తూ ఆటపాట ద్వారా సందడి చేశారు.





# ప్రవళిక ఆత్మహత్య ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలి

**ఓయూలో నిరసన వ్యక్తం, దీక్ష చేసిన విద్యార్థులు**

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఎన్ ఎస్ యు ఐ ఓయూ కమిటీ, తెలంగాణ స్టూడెంట్ పొలిటికల్ జాక్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉస్మానియా విశ్వవిద్యాలయం లో ప్రవళిక ఆత్మహత్యకు నిరసనగా లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు విద్యార్థులు నిరుద్యోగులు ర్యాలీగా ఆర్ట్స్ కళాశాల ఎదుట విద్యార్థిని విద్యార్థులు మౌన దీక్ష చేపట్టారు. ప్రభుత్వం విద్యార్థి నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించ లేనందుకే ఈనాడు ప్రవళిక ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. ప్రవళిక ఆత్మహత్య కారకులు ప్రత్యక్షంగా ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలి ప్రవళిక కుటుంబానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని హెచ్చరించారు. ఉద్యోగ నోటిఫికేషన్ జాప్యం, కొన్ని పోటీ పరీక్షలు వాయిదలతో ఇక్ గత్యంతరం లేక నిరుద్యోగులు ఇలా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ ఓయూ అధ్యక్షుడు మేడ.శ్రీను,స్టేట్ సెకరేటరి,వెంకట్ నాయక్ తేజవత్, వెలిగొండ నరసింహ తెలంగాణ స్టూడెంట్ పొలిటికల్ జాక్ అధ్యక్షుడు, చంద్రశేఖర్ టి ఎస్ పి జాక్ చైర్మన్ వికాస్,ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ లత విశ్వజన్ టి ఎస్ పి జాక్ రాష్ట్ర సెక్రటరీ, స్వాతి విద్యార్థి నాయకురాలు, సుమన్ గౌడ్, పరంధాములు చందు వినయ్ భీమ్సేన్ పాల్గొన్నారు.

# అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజులకు పెద్దపీట వేయాలి

**ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్..**



**ముషీరాబాద్,విశాల భారతి:** రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులానికి రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు పెద్దపీట వేయాలని ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్ డిమాండ్ చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ముదిరాజులను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలుగానే చూస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో ముదిరాజుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో శనివారం హైదరాబాదులోని గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద ముదిరాజుల సమస్యలతో కూడిన మేనిఫెస్టో విడుదల చేశారు. అనంతరం శివ ముదిరాజ్ మాట్లాడుతూ బీసీ డీ నుండి బీసీ ఏ లకు మార్చాలని, ముదిరాజుల అభివృద్ధి కోసం వెయ్యి కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక జిల్లా రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవులు కార్పొరేషన్లు చైర్మన్ ల నియామకంపై హామీ ఇవ్వాలని కోరారు. ముదిరాజు మహిళా సాధికారత కోసం పాటుపడాలని, ముదిరాజుల చరిత్ర సాంస్కృతిని అధ్యయం చేయడం కోసం ఒక ప్రత్యేక స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బడుగు జీవుల స్వేచ్ఛ సమానత్వం కోసం పోరాటం చేసిన పండుగ సాయన్న ముదిరాజ్, నెల్లి లక్ష్మీనారాయణ, మల్లి దశ ఉద్యమానికి ఊపిరి పోసిన పోలీస్ కిష్టన్న జయంతి వర్ధంతిలను ప్రభుత్వంమే అధికారికంగా నిర్వహించాలని కోరారు. అంతేకాకుండా వీరి విగ్రహాలను ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు చైతన్య వేదిక రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కురుమూర్తి, బ్రహ్మేంద్ర, ప్రేమలత, నరసింహ ముదిరాజ్, సురేష్, వెంకటేష్ తో పాటు చైతన్య వేదిక రాష్ట్ర జిల్లా మండల స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**బిఆర్ఎస్ యువ నాయకుడు ప్రవీణ్ రెడ్డి**



జిన్నారం, విశాల భారతి: ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల బొల్లారం బి.ఆర్.ఎస్ యువ నాయకుడు వి. ప్రవీణ్ రెడ్డి సూచించారు. శనివారం నాడు సిద్ధార్థ ఆసుపత్రి ఆధ్వర్యంలో బొల్లారం పోచమ్మ బస్తి ఏరియాలోని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన రావడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో దుర్గపతి దేవి, పరమశిల, గీత దేవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** బతుకమ్మ అంటే బతుకునిచ్చిన అమ్మ ప్రకృతిని పూజిస్తూ మహిళలను గౌరవిస్తూ వారి ఔన్నత్యాన్ని చాటుతున్న బతుకమ్మ పండుగ ప్రపంచానికి ఆదర్శంమని బీసీ ఐక్యవేదిక చైర్మన్ భేరి రామచందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లిలోని నేతాజీ నగర్ కాలనీలో భేరీ రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ సంబరాలను విశ్వమంతా మారు మోగేలా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరుకుంటూ తెలంగాణ ఆడబిడ్డలకి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.బేరి అనురాధ యాదవ్,నర్మదా యాదవ్, అనిత సాగర్,యాదమ్మ, జయమ్మ, కృష్ణవేణి,రాధమ్మ, భేరీ సంధ్యా యాదవ్, సోమిని యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




# గాయపడ్డ కార్మికులకు మెరుగైన వైద్య చికిత్స

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం**
- **మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే జిఎంఆర్**
- **గాయపడ్డ కార్మికులకు పరామర్శ..**

**పటాన్ చెరువిశాలభారతి :** బొల్లారం పారిశ్రామికవాడలోని అమర లాబ్స్ లో శుక్రవారం రాత్రి జరిగిన రియాక్టర్ల పేలుడులో తీవ్రంగా గాయపడి, ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను శనివారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు.
ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఐదుగురు కార్మికుల పరిస్థితి విషమంగా ఉందని తెలియడంతో వెంటనే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుతో ఫోన్లో మాట్లాడి వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే జిఎంఆర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ప్రమాద ఘటనలో పరిశ్రమ నిర్లక్ష్యం కారణమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వంతో పాటు పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి కార్మికులకు మెరుగైన పరిహారం అందిస్తామని తెలిపారు.
ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కార్మిక విభాగం రాష్ట్ర నాయకులు వరప్రసాద్ రెడ్డిలు ఉన్నారు.

# ముషీరాబాద్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

**బిజెపి సీనియర్ నాయకులు డిఎస్ రెడ్డి.**



**హైదరాబాద్,విశాల భారతి:** ముషీరాబాద్ నియోజకవర్గం ప్రజలు మార్పు కోరుకుంటున్నారని నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు డిఎస్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగకపోవడమే కారణమన్నారు. శనివారం గాంధీనగర్ లోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో డి ఎస్ రెడ్డి మాట్లాడారు. ఐదు సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పాలనలో అభివృద్ధి అంతంత మాత్రమే జరిగిందని నేటికీ కూడా డ్రైనేజీ మంచినీటి వ్యవస్థ సరిగ్గా లేదన్నారు. ఇప్పటికి కూడా తదితర డివిజన్ లోని బస్తీ, కాలనీలో కూడా సరైన రోడ్లు లేవని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కార్యకర్తలు నాయకులు కష్టపడితే ముషీరాబాద్ లో బీజేపీ జెండా ఎగురుతుందని, నరేంద్ర మోడీ సైనికులుగా మారి బిజెపిని రాష్ట్రమంతా గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికే మా మద్దతు

- **ఆర్.సి. పురం పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అసోసియేషన్**
- **ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన యూనియన్ సభ్యులు**

**పటాన్ చెరువిశాలభారతి :** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికే తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని రామచంద్రపురం పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ మేరకు శనివారం సాయంత్రం రామచంద్రాపురం డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో యూనియన్ సభ్యులందరూ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వాటిలో చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తున్నామని తెలిపారు. కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు మరింత ముందుకు వెళ్లాలంటే రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు అందించి, అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. పెయింటింగ్ వర్కర్స్ సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని, ఎన్నికల అనంతరం యూనియన్ కార్యకలాపాల కోసం సొంత భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, గోవింద్, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కుమార్ గౌడ్, ఐలేష్ యాదవ్, సీనియర్ నాయకులు, అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్, బాలప్ప, కుద్బుద్దిన్, రఫీ, శ్రీనివాస్ నగేష్, భాగయ్య, తదితరులు పాల్గొన్నారు.




# ప్రవళిక ది ప్రభుత్వ హత్యయే

**చనాగని దయాకర్**

**సికింద్రాబాద్,విశాలభారతి:** ప్రవళిక మృతికి కెసిఆర్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి అంటూ ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద నిరుద్యోగ ఫ్రంట్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. శనివారం రాత్రి ఓయూలో దయాకర్ ఆధ్వర్యంలో ప్రవళిక మృతి కి సంతాపం గా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. క్యాండిల్ ర్యాలీ లో పాల్గొన్న కాంగ్రెస్ అధికార ప్రతినిధి గౌతమ్,ఢిల్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం డి అలీ,టీపీసీసీ స్పోక్స్ పర్సన్ రియాజ్, కాంగ్రెస్ నాయకులు బాలలక్ష్మి మాట్లాడుతూ. ప్రవళిక ఆత్మహత్య పోలీసులు ఇతర కారణాలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆమె కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోటి రూపాయలు ఇవ్వాలని కోరారు.నిరుద్యోగ ఆత్మహత్యలు అన్ని ప్రభుత్వ హత్యలే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యూఐ ఓయూ అధ్యక్షుడు మెడ శ్రీను,విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

# మరో 11 గిన్నిస్ రికార్డుల లక్ష్యంగా ప్రదర్శన

**ఆరెగామీ పేపర్ తో రూపొందించిన పలు బొమ్మలను ప్రదర్శించిన గీతం పూర్వ విద్యార్థిని శివాలి శ్రీవాస్తవ**



**పటాన్చెరువిశాలభారతి:** ఇప్పటికే 13 గిన్నిస్ రికార్డులు సాధించి, అదే ఓ రికార్డుగా వినుతికెక్కిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ పూర్వ విద్యార్థిని శివాలి జోహ్రీ శ్రీవాస్తవ మరో 11 రికార్డులు లక్ష్యంగా శనివారం భారీ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఆమె తల్లిదండ్రులు కవితా జోహ్రీ శ్రీవాస్తవ, అనిల్ శ్రీవాస్తవలతో కలిసి అంగామీ పేపర్తో రూపొందించిన 6,500 గబ్బిలాలు, 5,500 కార్లు, 3,200 డెనోసార్లు, 1,800 కుక్కలు, 3,600 కప్పలు, 3,100 నెమళ్లు, 2,800 పెంగ్విన్లు, 3,100 పందులు, 4,100 షర్టులు, 6,000 మాప్లే ఆకులతో పాటు 6,200 నిమ్మతొనలను ఒకేచోట ఉంచి, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రదర్శనగా రికార్డు నెలకొల్పారు. అరెగామీ కాగితంలో రూపొందించిన వాటిని తయారు చేయడం ఒక ఎత్తయితే, వాటన్నింటినీ ఒకేచోట ప్రదర్శనగా పెట్టడం మరో ఎత్తు. గీతం గణితశాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.మల్లిఖార్జునరెడ్డి వాటికి లెక్కించి అధికారికంగా ధ్రువీకరించారు. ఈ పత్రాలను గిన్నిస్ అధికారులకు పంపి, వారి ఆమోదం తరువాత రికార్డును ఖరారు చేయనున్నారు. శివాలీ ఇప్పటికే 13 గిన్నిస్ వరల్డ్ రికార్డులతో పాటు 15 అసిస్ట్ వరల్డ్ రికార్డులు, నాలుగు యూనిక్ వరల్డ్ రికార్డులను నెలకొల్పిన విషయం విదితమే. తాజాగా లక్ష్యించిన మరో 11 గిన్నిస్ రికార్డులను శివాలీ సాధించాలని గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, బీటెక్ తొలి ఏడాది సమన్వయకర్త ప్రొఫెసర్ పి.త్రినాథరావు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు అభిలషించారు.



# చంద్రబాబు అరెస్టు మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద హై టెన్షన్

- **బాబు అరెస్టుతో మద్దతుదారుల మెరుపు నిరసన**
- **మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద హై టెన్షన్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను నిరసిస్తూ కొంతమంది ఆందోళనకు దిగడంతో శనివారం మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద హైటెన్షన్ నెలకొంది. మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వరకు బాబు అరెస్టుకు నిరసిస్తూ ఆయన మద్దతుదారులు నిరసన చేపట్టాలని పులుపునివ్వడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ నేపథ్యంలో మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద నిరసనకారులతో రసాభాసగా మారింది. దీంతో పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకు దిగిన నిరసనకారులను అడ్డుకున్నారు. మేము శాంతియుతంగా నిరసనను తెలిపితే అడ్డుకోవడమేంటని చంద్రబాబు మద్దతుదారులు మెట్రో స్టేషన్ అధికారులపై మండిపడ్డారు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరగడం, సాంకేతిక కారణాలు చెబుతూ మెట్రో స్టేషన్ అధికారులు మూసివేశారు.



## అమర లాబ్స్ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం

- సుమారు పది మంది కార్మికులకు తీవ్ర గాయాలు
- ఐదుగురు కార్మికుల పరిస్థితి విషమం

**జిన్నారం, విశాల భారతి:** బొల్లారం పారిశ్రామికవాడలోని అమరా ల్యాబ్స్ పరిశ్రమలో ఒక్కసారిగా రియాక్టర్లు పేలడంతో భయంకరమైన శబ్దాలు వచ్చాయి. దీంతో పారిశ్రామిక వాడలో తీవ్రభయాందోళన గురయ్యారు. చుట్టుపక్కల నున్న ఫైరింజలతో మంటలను అదుపు చేసినప్పటికీ కార్మికులు తీవ్ర గాయాలకు పాలయ్యారు. శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. ప్రభుత్వపరంగా మెరుగైన చికిత్సకు సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రమాదం జరిగిన సమయానికి సుమారు 15 మంది కార్మికులు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. గాయాల పాలైన కార్మికులకు తక్షణమే న్యాయం చేయాలని స్థానిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు. న్యాయం జరగని ఎడల కార్మికుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

**ఫైర్ స్టేషన్ ఎక్కడ?..**

బొల్లారం పారిశ్రామికవాడలో ఫైర్ స్టేషన్ లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు నాయకులు, అధికారులు తూతూ మంత్రంగా త్వరలోనే ఫైర్ స్టేషన్ ఏర్పాటు జరుగుతాయని హామీలు ఇవ్వడం శర మామూలైపోయింది. ఇతర ప్రాంతాల నుండి ఫైర్ ఇంజన్లు వచ్చే టప్పటికి నష్టం పెద్ద ఎత్తున జరుగుతుందని, దీనిపై నాయకులు, అధికారులు ఫైర్ స్టేషన్ ఏర్పాటయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కార్మికుల కోరుతున్నారు.





## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం పక్కా

- మహిళా కాంగ్రెస్ నేత కాటా సుధా శ్రీనివాస్ గౌడ్
- రాళ్లకత్వలో గడపగడపకు కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాల ప్రచారం చేసిన

**పటాన్ చెరు విశాలభారతి:** జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మహిళా కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాల ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే, అధికారంలోకి వచ్చిన తర్వాత 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని అన్నారు. ప్రతి మహిళకు 2,500 తో పాటు ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, రైతు కూలీలకు మరియు భూమి లేని రైతులకు సైతం రైతు భీమా పథకం అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ రవీందర్ గౌడ్, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, ఉపసర్పంచ్లు రవి, రమేష్, ఎస్సి సెల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ మహేష్, గ్రామ అధ్యక్షుడు సుధాకర్, వార్డ్ మెంబెర్స్ శ్రీ రాములు, శేఖర్, సురేష్, గ్రామ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, నాయకులు లక్ష్మణ్, జె రవీందర్, బి శ్రీను, రమేష్, శంకర్, బాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## కార్పొరేటర్ సింధు కుమారుడు 'జై వీర్' జన్మదినం

**అంగవైకల్య విద్యార్థులకు యూనిఫారం కోసం విరాళం**

**పటాన్ చెరువిశాలభారతి :** భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్ష్ రెడ్డి దంపతుల కుమారుడు జైవీర్ పుట్టినరోజు సందర్భంగా అంగవైకల్య విద్యార్థులకు యూనిఫారం కోసం విరాళం అందజేశారు.

భేల్ టౌన్ షిప్ లోని అభిలాష వోకేషనల్ సెంటర్ (వెల్ఫేర్ ఫర్ ఇంటలెక్చువల్లీ చిల్డ్రన్) కు వీఏఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో సుమారు 80 మందికి సరిపడా యూనిఫాంలకు కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి విరాళం ఇచ్చారు. కార్పొరేటర్ సింధు మాట్లాడుతూ కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా అంగవైకల్యం పిల్లలకు తన వంతు సాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. వొకేషనల్ సెంటర్ సందర్శించిన కార్పొరేటర్ అక్కడ శిక్షణతో పాటు ఉపాధి పొందుతున్న అంగవైకల్యం పిల్లలు తయారు చేసిన చేతి వృతుల వస్తువులు పరిశీలించారు. క్లాస్ రూంలో షెడ్ మరమ్మతుల పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు వీఏఆర్ ట్రస్ట్ చైర్మన్ ఆదర్శ్ రెడ్డి, ప్రిన్సిపల్ సరస్వతి, సత్యవతి, వినోద్, సరోజ్, సురేందర్ పాల్గొన్నారు.




## ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించాలి

**అల్వాల్, విశాలభారతి:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు వారి ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా, వినియోగించుకునే విధంగా ఓటర్లకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా అల్వాల్ ఏరియాలో పోలీస్ స్టేషన్ నుండి టెంపుల్ అల్వాల్, వైష్ణవి మాత టెంపుల్, భాటియా బేకరీ, వెంకటాపురం, లోతుకుంట, పలు ప్రాంతాలలో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇద్దరు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, నలుగురు ఎస్సైలు, ఇద్దరు ఏఎస్సైలు, 35 మంది కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.





## కరెంట్ కోతలతో పంటలు ఎండుతున్నయ్

**ముడిమ్యాల గ్రామ రైతుల ఆందోళన**

**చేవెళ్ల, విశాల భారతి:** కరెంట్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రాత్రి గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించి.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... సర్కారు వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇస్తున్నామని చెబుతున్నా... 12 గంటలు కూడా సరఫరా చేయడం లేదని మండిపడ్డారు. ఇందులోనూ కోతలు పెడుతుండడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 24 గంటల పాటు కరెంట్ ఇవ్వకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం విద్యుత్ సిబ్బందికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రైతులు సంకేపల్లి నర్సింలు, కుమ్మరి మైసయ్య, దయాకర్, బ్యాగరి సత్తయ్య, ప్రవీణ్ కుమార్, ఊరడి ప్రవీణ్ కుమార్, విజయ్, దామరిగిద్ద శ్రీరాములు, పడాల బాబు, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
06
ఆదివారం,
15 అక్టోబర్ 2023
హైదరాబాద్





# బతుకమ్మ సంబరాలు షురూ..

**పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్‌లో ఘనంగా వేడుకలు**

**పెద్ద అంబర్‌పేట, విశాల భారతి:** ప్రకృతిని ఆరాధిస్తూ, అనుబంధాలను గుర్తుచేస్తూ సాగే తెలంగాణ పూల ఉత్సవం బతుకమ్మ పండుగ శనివారం పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ లోని కుంట్లూరులో ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, అత్యంత భక్తి శ్రద్ధలతో గౌరీదేవిని పూజించి ఆడి పాడారు. యువతులు బతుకమ్మ, డీజే పాటలకు స్టెప్పులు వేశారు. కుంట్లూర్ 24 వార్డ్ గణేశ్ నగర్ కాలనీలో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కౌన్సిలర్ కందాడ అనుపమ సుప్రసేనారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో పూలని ఆరాధించే పండుగ ఒక తెలంగాణలో ఉంటుందని ఆమె అన్నారు. అందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. భాద్రపద అమావాస్య సందర్భంగా మొదలైన ఎంగిలి పూల బతుకమ్మ 9 రోజుల పాటు మహిళలు వైభవంగా జరుపుకుంటారు. ఈ నెల 22న సద్దుల బతుకమ్మతో ఈ సంబరాలు ముగుస్తాయి.

# 'బతుకమ్మ వేడుకలు ఘనంగా షురూ'

**తుర్కయంజాల్, విశాలభారతి:** రంగు రంగుల పుష్పాలతో వీధులన్నీ హరివిల్లులయ్యాయి.. బతుకమ్మలో ఒద్దికగా ఒదిగిన తంగేడు పూలు తరించాయి. కలువ పూలు కనువిందు చేశాయి. గులాబీ పూలు గుబాళించాయి. మందారాలు మరింత ఎర్రబడ్డాయి.. కట్ల పూలు కళకళలాడాయి.. సొర, చామంతి పూలు పరిమళాలు పంచాయి.. గోగు పూలు సంబురపడ్డాయి.. ముద్ద బంతులు మురిశాయి.. వెరసి రంగారెడ్డి జిల్లాలో సోమవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా ఆరంభమయ్యాయి. గునుగు, సీత జడ పూలు సిగుపడుతుంటే నందివర్ధనాలు తెలుపు కాంతులను వెదజల్లాయి.. మహిళలు పెరుగన్నం, సజ్జముద్దలు, ఎండు కొబ్బరి అన్నం, పులిహోర, చపాతి ముద్దలు, బియ్యం, నువ్వులను గౌరమ్మకు నైవేద్యంగా సమర్పించారు.



**'తుర్కయంజాల్‌లో కన్నుల పండువగా బతుకమ్మ'**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి శ్రీ సాయి హోమ్స్2లో బతుకమ్మ వేడుకలు ఘనంగా ఆరంభమయ్యాయి. బతుకమ్మను మహిళలు, యువతులు, చిన్నారులు రంగు రంగుల పూలతో తయారు చేసి, ఒకచోట ఉంచి ఆడి పాడారు. రంగురంగుల పూలను పేర్చి.. ఉయ్యాల పాటలతో మహిళలు ఆడిపాడారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. లక్ష్మి, నిర్మల, అనుమాండ్ల రజిత, శ్రీవాణి, గీత, రజిత, సౌజన్య పాల్గొన్నారు.




# బోడుప్పల్ లో కోలాహలంగా బతుకమ్మ వేడుకలు

**బోడుప్పల్,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా కోలాహలంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ నగరంలోని బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో 17వ డివిజన్ రాంరెడ్డి నగర్ కాలనీ లో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను. శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మహిళలందరూ తీరొక పూలతో బతుకమ్మ ను పేర్చి కలిసికట్టుగా పాటలు పాడుతూ బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆటలాడారు.

# బోడుప్పల్లో యదేచ్ఛగా కబ్జాలు

- లబో దిబోమంటున్న నిరుపేద బాధితులు
- సర్వేనెంబర్ 63 / 36 లో కూడా ఇదే తంతు
- పట్టించుకోని ఎమ్మార్వో, కార్పొరేషన్ విభాగం



**బోడుప్పల్ ,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయిని అమృతం సన్నాఫ్ వీరయ్య, మాజీ వార్డు సభ్యులు వీరి అన్న పి, మహాలింగం, వీరి చెల్లి జి, పుష్ప, వీరు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబర్ 63/36 లో ప్లాట్ నెంబర్ 3 లో 350 గజాల ప్లాటును గతంలో కొనుగోలు చేసినారు. ఈ ప్లాట్ పై పాశం మల్లేష్, అతని కొడుకు కలిసి కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ప్లాటును చదును చేసి ఫెన్సింగ్ వేయుటకు సిద్ధం చేయగా మాకు తెలిసి మేము అడ్డుకున్నాం దీనిపై మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో 11.07.2023 నుండి పలుమార్లు ఫిర్యాదు చేసిన కూడా ఎలాంటి స్పందన లేకుండా పట్టించుకోకుండా కబ్జా చేస్తున్నవారు, పోలీసులు కుమ్మక్కైనారు అనే నేపంతో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని దీనికి కబ్జా చేస్తున్న వారిపై ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేయడానికి వెనుకడుగు వేస్తున్నరని గతంలో కూడా ఎమ్మార్వో, ఎసిపికి కూడా ఫిర్యాదు చేసాము కానీ మాకు ఎలాంటి న్యాయం జరగలేదు కావున మా ప్లాట్ పై ఎవరూ రాకుండా వారిపై చర్యలు తీసుకోవాలని మాకు న్యాయం జరగాలని మీ మీడియా ముఖంగా తెలియజేస్తున్నామని సాయిని అమృతం బోడుప్పల్ మాజీ వార్డు సభ్యులు తెలిపారు.



# 'పేదలకు ఆపన్నహస్తం'

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయలై ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ రమణమేరీకి అభిన చారిటబుల్ ట్రస్ట్, ముత్తూట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ సీఎస్ఆర్ విభాగం అండగా నిలిచింది. రమణమేరి కుటుంబానికి రూ.35,000 ఆర్థిసహాయం అందించారు. ఇలాంటి ఉదాత్తమైన చర్యను విజయవంతం చేసినందుకు వైద్యులు, వాలంటీర్ల బృందానికి అభిన చారిటబుల్ ట్రస్ట్, ముత్తూట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ సీఎస్ఆర్ విభాగం తరుపున ధన్యవాదాలు తెలిపారు. గడిచిన ఎన్నో సంవత్సరాలుగా అభిన చారిటబుల్ ట్రస్ట్, ముత్తూట్ ఫైనాన్స్ సహకారంతో ఎందరో నిరుపేద కుటుంబాలకు సహాయసహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముత్తూట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ సీఎస్ఆర్ విభాగం జనరల్ మేనేజర్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ రానున్న రోజుల్లో తమ సేవలను మరింత విస్తరించి, మానవతా హృదయంతో ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమృతవాణి డైరెక్టర్ ఫాదర్ గురుశ్రీ పప్పుల సుధాకర్, అభిన చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ సురేష్, రేమండ్ ఫ్రాన్సిస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కేసి పువ్వేసి చందమామ..

- తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చిన మహిళలు
- చిట్యాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**చిట్యాల,విశాలభారతి:** తెలంగాణ బతుకమ్మ పండుగ పూల సంబరాన్ని చిట్యాల పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదుర్గ గుడి దగ్గర, అలాగే 10వ వార్డు, వెంకటాపురం లో మహిళలు ఆత్మీయతకు అనుబంధానికి అద్దం పట్టేలా మహిళలందరు బతుకమ్మలతో ఓ చోట చేరి ఆటపాటలతో సందడి చేశారు.బంగారు గౌరమ్మ ఉయ్యాలో అంటూ ఒక్కేసి పువ్వేసి చందమామా అంటూ బతుకమ్మ పాటలతో భక్తితో బతుకమ్మ ఆడారు. అనంతరం అందంగా అలంకరించిన బతుకమ్మను పూజించిన మహిళలు చెరువుల్లో వాటిని వదిలిపెట్టారు. పోయిరా బతుకమ్మా అంటూ గౌరమ్మను తమ ఇంటికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పందిరి గీతా రమేష్, సిలువేరు మౌనిక శేఖర్, కనకదుర్గ దేవస్థానం కమిటీ సభ్యులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నిర్వహించారు.

